# చెరువ

CHERUVA

ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ సమాచార స్రవంతి మాస పత్రిక

POLICE VIJAYAWADA CITY DUTY INTEGRITY SAFETY

సంచిక – 61 | జనవరి – 2024 | పేజీలు : 4 | వెల : అమూల్యం (ప్రైవేట్ సర్క్యులేషన్)




## అజిత్ సింగ్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభోత్సవం

ఎన్.టి.ఆర్ జిల్లా నందు కొత్తగా ఏర్పాటు చేసిన అజిత్ సింగ్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను.02.12.2023 తేదిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి ఐ.పి.ఎస్.గారు ముఖ్య అతిధిగా విచ్చేసి వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అజిత్ సింగ్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ... నగరంలో పెరిగిన ట్రాఫిక్ దృష్ట్యా, అధికారులు వివిధ ఏరియాలలో తిరిగి ఏ ఏ ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో, ఏ ఏ ప్రదేశాలలో ట్రాఫిక్ రద్దీ ఉంటుంది అన్న విషయాలపై వివరాలను సేకరించి దానికి అనుగుణంగా పలు మార్పులను చేయడం జరిగింది అని తెలియజేశారు.

## ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు అధికారులతో డి.జి.పి.గారు సమీక్షా సమావేశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ కె.రాజేంద్రనాథ్ రెడ్డి ఐ.పి.ఎస్.గారు ది.13.12.2023న ఎన్.టి.ఆర్.జిల్లా, జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధి, మద్రాస్ సిమెంట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ క్యాంపస్‌లోని ఎంప్లాయిస్ ట్రైనింగ్ సెంటర్ నందు పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.గారు, డి.సి.పి.లు శ్రీ విశాల్ గున్ని ఐ.పి.ఎస్.గారు, శ్రీమతి అజిత వేజెండ్ల ఐ.పి.ఎస్.గారు, శ్రీ మోకా సత్తిబాబు గార్లు మరియు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.సమీక్షా సమావేశంలో ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ పరిధిలో కన్విక్షన్ బెస్ట్ పోలీసింగ్ విధానం, నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు, మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా అరికట్టడం, చేడునడత కలిగిన వారిపై నగర బహిష్కరణలు, అలవాటు పడిన నేరస్తులపై పి.డి.యాక్ట్ లు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ మొదలగు అంశాలపై మరియు ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏ విధంగా చర్యలు తీసుకున్నారు అన్న విషయాలపై సమీక్షా




సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా దొంగతనం కేసులు, కొట్లాట కేసులు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగు నేరాలు ఘననీయంగా తగ్గినాయి అని, కన్విక్షన్ బెస్ట్ పోలిసింగ్ విధానం ద్వారా అధిక సంఖ్యలో శిక్షలు పడినాయని గుర్తించి నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. గారిని మరియు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అభినందించడం జరిగింది.

## భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ



శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వాళ్ళ దేవస్థానం నందు వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవము మరియు శంకుస్థాపన కార్యక్రమమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు విచ్చేసిన సందర్భంగా శ్రీ కనకదుర్గ నగర్ నందు ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్.గారు ఇతర అధికారులతో కలిసి పర్యవేక్షించి శంకుస్థాపన చేయు ప్రాంతము మరియు పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి, కార్యక్రమమునకు విచ్చేయు ప్రముఖులకు మరియు ప్రజలకు లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ పరంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు సూచనలు అందించడం జరిగింది.

## వరుసగా రెండోసారి డి.జి.పి.డిస్క్ అవార్డు స్వీకరించిన నగర పోలీస్ కమీషనర్ గారు




ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. గారి ప్రత్యేక కార్యాచరణల వలన నగరంలో దొంగతనం కేసులు, కొట్లాట కేసులు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగు నేరాలు ఘననీయంగా తగ్గినాయి. నగరంలో దొంగతనం కేసులను త్వరితగతిన చేధించి, చోరీ సొత్తును రికవరీ చేయడం, చేధించిన కేసులలో కన్విక్షన్ బెస్ట్ పోలీసింగ్ విధానం ద్వారా అధిక సంఖ్యలో శిక్షలు పడేలా చేయడం. రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులపై నగర బహిష్కరణ మరియు పి.డి.యాక్ట్ లు అమలు చేయడంలో ఉక్కుపాదం మోపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లఘించిన వారికి మరియు చెడు నడత కలిగిన వారికి ప్రముఖులతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారిని మంచి మార్గంలో తీసుకురావడంలో కీలకపాత్ర పోషించినందుకు గాను మరియు వివిధ వి.వి.ఐ.పి./వి.ఐ.పి. కార్యక్రమాలు, దసరా, దీపావళి, ధర్నాలు, రాస్తారోకోలు మొదలగు కార్యక్రమాల బందోబస్తులలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు ప్రణాళికలను వేయడంలో కీలక పాత్ర వహించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్ గారిని వరుసగా రెండోసారి డి.జి.పి. డిస్క్ అవార్డుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. శ్రీ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఐ.పి.ఎస్.గారు అభినందించడం జరిగింది.




### డిసెంబర్ నెలలో సి.సి.ఫుటేజ్ ద్వారా ఛేదించిన కేసులు

- రోడ్డు ప్రమాదాలు – 19
- మిస్సింగ్‌లు – 36
- దొంగతనాలు – 45
- ఇతరులు – 5




**ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనరేట్ వాట్సాప్ నెంబర్**

**7328909090**

# 61వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు






ది 06.12.2023న 61వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవము సందర్భంగా సి.ఎ.ఆర్.,హెడ్ క్వార్టర్స్, కమాండ్ కంట్రోల్ నందు నిర్వహించిన హోంగార్డు ఆవిర్భావ దినోత్సవమును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.యస్ గారికి హోంగార్డ్లు గౌరవ వందనం సమర్పించి, సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... హోంగార్డ్స్ అవిర్భావ దినోత్సవం సందర్భంగా హోంగార్డు అందరికి శుభాకాంక్షలు తెలిపారు, రాష్ట్రంలో హోంగార్డులు పోలీసులతో సమానంగా అన్ని రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నారని, L&O, ట్రాఫిక్, కమాండ్ కంట్రోల్, బి.డి. టిం, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, పోలీస్ బ్యాండ్, పోలీస్ హాస్పిటల్, మొదలగు వివిధ విభాగాలో పోలీసులుతో సమానంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం 2024 వ సంవత్సరంలో పదవీకాలం పూర్తి చేసుకుని పదవీవిరమణ చేస్తున్న హోంగార్డులకు శాలువా కప్పి సత్కరించడం జరిగింది. నగర పోలీస్ కమీషనర్ గారు హోంగార్డులతో మాట్లాడి వారి సాధక భాదలను తెలుసుకుని వాటిపై కమాండెంట్ గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# పశ్చిమ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం




ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ విశాల్ గున్ని ఐ.పి.ఎస్. గారు ది.12.12.2023 న ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నందు పశ్చిమ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ డా.కె. హనుమంతరావు గారు, సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, మరియు ఎస్.ఐ.లతో నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ... నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు పెండింగ్ కేసులను త్వరితగతంగా పరిష్కరిస్తూ వాటి సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల రిసెప్షన్ లలో వున్నవారు మర్యాదగా వ్యవహరించాలని, గంజాయి కేసులలో కూడా నిర్దేశిత సమయానికి చార్జ్ షీట్ వేయాలని,సిబ్బంది అందరు తమ విధులలో మెరుగైన పనితీరు చూపించాలని ఆదేశించారు.మహిళా సంబంధిత కేసులలో ఎటువంటి అలసత్వం లేకుండా దర్యాప్తు చేయాలని మరియు ఎక్కడా మహిళలపై ఈవ్ టీజింగ్ లేకుండా చూడాలని, బ్లేడ్ బ్యాచ్, గంజాయి సేవించే మరియు అమ్మే వారిపై ప్రత్యేక నిఘా పెంచాలని ,క్రమం తప్పకుండా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి అనుమానిత వ్యక్తులపై నిఘా ఏర్పాటు చెయ్యాలని తెలిపారు.

# సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్



క్రిస్మస్ వేడుకల సందర్భంగా ది.21.12.2023న ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ పరిపాలనా విభాగం సిబ్బంది పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సెమి క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్., పాల్గొనారు.ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్., గారు,పోలీసు మరియు పరిపాలనా విభాగ అధికారులకు, సిబ్బందికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, సెమి క్రిస్మస్ కేకును కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలను తెలియజేసారు.

## విజయవాడ పోలీసుల సమగ్ర దర్యాప్తు - వేగవంతంగా శిక్షలు

- ✔ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో 2021 సం॥లో కొట్టి బెదిరింపులకు పాల్పడిన కేసులో నిందితులైన బోడా స్టీఫెన్ (22 సం॥) మరియు బోడా సురేష్ (42 సం॥) లపై నేరం ఋజువైనందున ది.04.12.2023వ తేదీన నాల్గవ అడిషనల్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ గారు నిందితులకు ఒకొక్కరికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష మరియు 3,000/– రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.
- ✔ భవానీపురం పోలీస్ స్టేషన్లో 2016 సం॥లో భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తూ చనిపోయేవిధంగా ప్రేరేపించిన కేసులో నిందితుడైన జాన్ పాడ్ సైదులు పై నేరం ఋజువైనందున ది.05.12.2023వ తేదీన మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్ట్ గారు. నిందితుడికి ఏడు సంవత్సరాలు కఠినకారాగారా జైలు శిక్ష మరియు 2,700/– జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.
- ✔ కృష్ణలంక పోలీస్ స్టేషన్ లో 2014 సం॥లో భార్యను వేధిస్తూ చనిపోయేవిధంగా ప్రేరేపించిన కేసులో నిందితుడైన వంకా దుర్గాప్రసాద్ (50 సం॥) పై నేరం ఋజువైనందున ది.06.12.2023వ తేదీన మహిళా సెషన్స్ కోర్ట్ కం ఐదవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్ట్ జడ్జి గారు. నిందితుడికి ఐదు సంవత్సరాలు కఠినకారాగారా జైలు శిక్ష మరియు 1,500/– జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.
- ✔ అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ 2022 సం॥ లో కోట్లట కేసులో నిందితుడైన గొనా కిషోర్ (23 సం॥) పై నేరం ఋజువైనందున ది.06.12.2023 వ తేదీన మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ గారు నిందితుడికి నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.
- ✔ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో 2014సం॥లో చీటీలు వేసి మోసం చేసిన కేసులో నిందితురాలైన షేక్ నసీమా (43సం సం॥) పై నేరం ఋజువైనందున ది.08.12.2023వ తేదీన 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ గారు నిందితురాలికి మూడుసంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది
- ✔ గవర్నర్ పేట పోలీస్ స్టేషన్లో 2020 సం॥లో హత్య కేసులో నిందితుడైన పులి దుర్గాప్రసాద్ (43 సం॥), అను అతని పై నేరం ఋజువైనందున ది.21.12.2023వ తేదీన గౌరవనీయులైన 8వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ గారు నిందితునికి జీవిత ఖైదు మరియు 500/– రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.
- ✔ సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ 2023 సం॥లో రాత్రి సమయంలో ఇంటిలో దొంగతనం చేసిన కేసు నిందితుడిపై నేరం ఋజువైనందున ది.29.12.2023 వ తేదీన మూడవ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గారు షేక్ హుస్సేన్ సాగర్ (37 సం॥) కు నాలుగు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

# అడిషనల్ ఎస్.పి. నుండి నాన్ క్యాడర్ ఎస్.పి.గా పదోన్నత



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడిషనల్ ఎస్.పి.లు, ఎస్.పి.లు (నాన్ క్యాడర్) గా పదోన్నతి పొందినారు. వీరిలో ఎన్.టి.ఆర్.జిల్లా క్రైమ్ ఏ.డి.సి.పి.గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి పి.వెంకటరత్నం గారు అడిషనల్ ఎస్.పి. నుండి ఎస్.పి. (నాన్ క్యాడర్) గా పదోన్నతి పొంది విశాఖపట్నం క్రైమ్ డి.సి.పి.గా బదిలీ అయిన నేపథ్యంలో శ్రీమతి పి.వెంకటరత్నం గారు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్., గారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించినారు.

## భవానీ దీక్షా విరమణ సందర్భంగా
# సమీక్షా సమావేశం



ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.యస్. వారి ఆదేశాల మేరకు ది. 03-01-2024 తేది నుండి ది. 07-01-2024 తేది వరకు జరిగిన భవాని దీక్షా విరమణ కార్యక్రమము సందర్భంగా ది. 28.12.2023 న ట్రాఫిక్ డి.సి.పి. శ్రీ కే. చక్రవర్తి, వారి కార్యాలయంలో ట్రాఫిక్ అధికారులు ఏ.డి.సి.పి., ఎ.సి.పి.లు మరియు సి.ఐ.లతో ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాట్లు, భక్తుల వాహనముల పార్కింగ్ ప్రదేశముల వివరములు, వాహనముల క్రమబద్ధీకరణ, వాహనముల మళ్ళింపులు, గిరి ప్రదక్షణ మార్గములో తీసుకొనవలసిన జాగ్రత్తలు గురించి సూచించినారు.

# ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ వార్షిక నేర సమీక్షా సమావేశం-2023



**1. తగ్గిన రిపోర్టెడ్ కేసులు:**

2021వ సం॥లో నమోదైన కేసుల సంఖ్య–17,174.
2022 వ సం॥లో నమోదైన కేసుల సంఖ్య–15,329.
2023వ సం॥లో నమోదైన కేసుల సంఖ్య–12,380.

**2. భారీగా తగ్గిన విచారణ దశలో వున్న కేసులు:**

2023వ సం॥లో జనవరి 01వ తారీఖున విచారణలో వున్న కేసులు –6,559.

2023వ సం॥లో చివరికి విచారణలో వున్న కేసులు –5,523.

**3. గణనీయంగా తగ్గిన తీవ్రమైన చోరీ కేసులు :**

2021 వ సం॥ లో నమోదైన కేసుల సంఖ్య–238.
2022 వ సం॥లో నమోదైన కేసుల సంఖ్య–217.
2023 వ సం॥ లో నమోదైన కేసుల సంఖ్య–187.

**4. తగ్గిన హత్యలు :**

2021వ సం॥లో నమోదు అయిన హత్య కేసుల సంఖ్య–49.
2022వ సం॥లో నమోదు అయిన హత్య కేసుల సంఖ్య–42.
2023వ సం॥లో నమోదు అయిన హత్యకేసుల సంఖ్య–32.

**5. తగ్గిన భౌతిక దాడులు :**

2021వ సం॥లో నమోదు అయిన తీవ్రమైన భౌతికదాడులు కేసుల సంఖ్య–131.

2022వ సం॥లో నమోదు అయిన తీవ్రమైన భౌతికదాడులు కేసుల సంఖ్య–100,

2023వ సం॥లో నమోదు అయిన తీవ్రమైన భౌతికదాడులు కేసులసంఖ్య–66.

**6. రోడ్డు ప్రమాద కేసులు:**

2021వ సం॥లో జరిగిన రోడ్డు ప్రమాదాలు–1147.
చనిపోయినవారు –356.

2022వ సం॥లో జరిగిన రోడ్డు ప్రమాదాలు–1358.
చనిపోయినవారు –418.

2023వ సం॥లో జరిగిన రోడ్డు ప్రమాదాలు–1312.
చనిపోయినవారు –352.

**7. సైబర్ క్రైమ్ కేసులు:**

2021వ సం॥లో నమోదు అయిన కేసుల సంఖ్య–146.
2022వ సం॥లో నమోదు అయిన కేసుల సంఖ్య–159.
2023వ సం॥లో నమోదు అయిన కేసుల సంఖ్య–156.

**8. ఎస్.సి. మరియు ఎస్.టి. కేసులు:**

2022వ సంవత్సరంలో నమోదు అయిన కేసుల సంఖ్య –97.
2023వ సంవత్సరంలో నమోదు అయిన కేసుల సంఖ్య –66.

2023వ సంవత్సరంలో 61 శాతం కేసులలో దర్యాప్తు పూర్తి చేసి నిందితులను అరెస్టు చేయడం జరిగింది.

నేరం రుజువైన 82 శాతం కేసులలో సకాలంలో (60 రోజులలో) చార్జీషీట్లను వేయడం జరిగింది.

**9. ఛేదించిన ముఖ్యమైన కేసులు:**

- వీరులపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరులపాడు గ్రామంలో మహిళను అత్యాచారం చేసిన అనంతరం హత్య చేసి బంగారు నగలు దోచుకెళ్ళిన (Cr.no.101/2023 U/s 302,376,380 IPC) కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి పూర్తి చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.
- కంచికచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కీసర, బి.జె.టి కళాశాల సమీపంలో ఒక లారీని పట్టుకుని అక్రమంగా తీసుకువెళుతున్న సుమారు 5 లక్షల 10 వేల రూపాయల విలువ చేసే 255 కె.జి.ల గంజాయి స్వాదీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేసి క్రైమ్ నెం. 378/2023U/S 8 © r/w 20 (b) (ii)(C) of NDPS Act of Kanchikacherla PSగా కేసు నమోదు చేయడం జరిగింది.
- భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బాలుడి కిడ్నాప్ కేసులో క్రైమ్ నెం 554/2023 U/S 364(A) r/w 34 IPCగా కేసు నమోదు చేసి గంటల వ్యవధిలో కిడ్నాప్ చేసిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.
- భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కిడ్నీ మార్పిడికి సంబంధించి అధిక డబ్బులు ఆశ చూపి నకిలీ ధ్రువపత్రాలను సృష్టించడానికి ప్రయత్నించిన కేసులలో క్రైమ్ నెం. 1) Cr.No.645/2023 U/S 420, 199 R/W 34 IPC& 2) Cr.No. 652/2023 U/S 420, 177, 199 r/w 34 IPC of Bhavanipuram PSగా కేసులను నమోదు చేసి దర్యాప్తు అనంతరం కేవలం మూడు రోజుల వ్యవధిలో నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.
- అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెం. 516/2023 U/s 380 IPCలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయల విలువైన బంగారు మరియు వెండి ఆభరణాలను ( పూర్తి చోరీ సొత్తు )స్వాధీనం చేసుకోవడం జరిగినది.
- గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధి గోరా పార్క్ లో క్షణికావేశంలో జరిగిన హత్య క్రైమ్ నెం 257/2023u/s 302 r/w 34I.P.C కేసులోఇద్దరు మైనర్లను అరెస్ట్ చేయడం జరిగింది. నేరం జరిగిన నాలుగు రోజులలో ఆధారాలను సేకరించి నేరం చేసిన ఇద్దరు మైనర్లను అదుపులోనికి తీసుకుని జువైనల్ హోంకు తరలించడం జరిగింది.
- గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో జరిగిన దొంగతనం Cr.No.10/2023 U/s 457,380 IPC కేసులో సి.సి.ఎస్. పోలీస్ వారు వేగవంతంగా దర్యాప్తు చేసి ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయల విలువైన బంగారు మరియు వెండి ఆభరణాలను (పూర్తి చోరీ సొత్తు)స్వాధీనం చేసుకోవడం జరిగినది.
- భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కబేళా రోడ్డు లో రాత్రి సమయంలో జరిగిన దొంగతనం Cr.No.206/2023 u/s 454, 380 IPC of Bhavanipuram PS కేసులో సి.సి.ఎస్. పోలీస్ వారు వేగవంతంగా దర్యాప్తు చేసి నలుగురు నిందితులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి సుమారు 28 లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలను మరియు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగినది.
- గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉలవచారు కంపెనీ సమీపంలో రాత్రి సమయంలో జరిగిన దొంగతనం Cr.No.129/2023, U/s.457, 380 IPC of Gunadala PS కేసులో మూడు రోజులలో వేగవంతంగా దర్యాప్తు చేసి ఇద్దరు నిందితులను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి సుమారు35 లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలను మరియు నగదును(పూర్తి చోరీ సొత్తు)నుస్వాధీనం చేసుకోవడం జరిగినది.

**10. కోర్టు మానిటరింగ్ సిస్టం:**

దేశంలోనే మొట్టమొదటి సారిగా 2004వ సం॥లో విజయవాడ నగరంలో కోర్టు మానిటరింగ్ సిస్టంను ప్రారంభించడం జరిగింది. ఈ వ్యవస్థను ప్రారంభించిన తరువాత కోర్టు వ్యవహారాలలో కేసుల విచారణ విషయంలో గణనీయమైన పురోగతి వచ్చింది. ప్రతి ఏ.సి.పి./సి.ఐ./ఎస్.ఐ.లకు 5 ముఖ్యమైన కేసుల మానిటర్ చేసేవిధంగా ఏర్పాటు చేయడం జరిగింది. దీనివలన కేసులలో నేరస్థులకు పడే శిక్షల శాతం బాగా పెరిగింది.

**11. చాట్ బాట్ సేవలు:** వివిధ ప్రదేశాలలో పోగొట్టుకుంటున్న మొబైల్ ఫోన్లను గుర్తించి వారికి త్వరితగతిన అందించాలనే ఉద్దేశ్యంతో మరియు పోలీస్ వారి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సదుద్దేశ్యంతో ప్రజల సౌకర్యార్ధం చాట్ బాట్ సేవలను ప్రారంభించి 2516 మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందించడం జరిగింది.

**12. స్పందన కార్యక్రమం:** ప్రజాసమస్యల సత్వర పరిష్కార వేదిక “స్పందన” కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సర కాలంలో 3,402 మంది నుండి ఫిర్యాదులు రాగా 3,142 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. ఇంకా 260 ఫిర్యాదులు విచారణలో వున్నాయి.

**13. దిశా పోలీస్ స్టేషన్:** మన రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళా సాధికారత మరియు వారి యొక్క భద్రతనుపెంచే దిశా కార్యక్రమాన్ని నగర పోలీసులు విజయవాడ నగర నలుమూలల మహిళలలో అవగాహన పెరిగే విధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దిశా పోలీస్ స్టేషన్ ద్వారామహిళల భద్రత కొరకు ప్రవేశపెట్టిన దిశ యాప్ ను నగర పోలీసులు నగరంలోని మహిళలకు దిశా యాప్ వలన ఉపయోగాల గురించి అవగాహన కల్పించి వారి ద్వారా 21,72,434 డౌన్లోడ్స్ చేయించడం జరిగింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 180 కేసులను నమొదుచేసి వాటిని వేగవంతంగా దర్యాప్తు చేసి సదరు బాధిత మహిళలకు సత్వరన్యాయం మరియు భద్రత కల్గించడం జరిగింది.సదరు దిశా ఎస్.ఓ.ఎస్ యాప్ ద్వారా వచ్చిన 500 కాల్స్ లను త్వరితగతిన పరిష్కరించడం జరిగింది. అలాగే 36 ఫిర్యాదులను ఎఫ్.ఐ.ఆర్ లుగా నమోదు చేయడం జరిగింది.

**14. చేరువ మరియు ఫాల్కన్ వాహనాలు :** 2023 సంవత్సరంలో చేరువ వెహికల్ ద్వారా 230 ముఖ్యమైన ప్రదేశాలలో ప్రజలకు ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు మహిళా సంబంధిత నేరాల గురించి, చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల సంబంధించి, దొంగతనాలను సంబంధించి, వీడియోలను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుంది. అలాగే ముఖ్యమైన బందోబస్తులకు 26 ప్రదేశాలలో ఫాల్కన్ వెహికిల్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

**15. క్రైమ్ స్పాట్ బృందాలు :** వివిధ నేరాలలో నేర ఛేధనకు మరియు పటిష్టమైన సాక్ష్యాలను సేకరించి నిందితులకు శిక్షలు పడే విధంగా చేయడం కోసం ఏర్పాటు చేసిన క్రైమ్ స్పాట్ బృందాలు ఈ సంవత్సరం హత్యకేసులు, హత్యాయత్నం కేసులు, దొంగతనాలు, అనుమాస్పద మృతి కేసులు, రోడ్డు ప్రమాదాలు మొదలగు మొత్తం 478 కేసులలో పాల్గొని నిందితులు తప్పించుకోకుండా పటిష్టమైన సాక్ష్యాలను సేకరించడం జరిగింది.

**16. కమాండ్ కంట్రోల్ & సి.సి.కెమెరాలు :** అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని ముఖ్యమైన ప్రదేశాలలో2030 సి.సి.కెమెరాలు వాడుకలో వున్నవి మరియు వాడుకలో వున్న 650 సి.సి.కెమెరాలకు మెమరీ కార్డులను వేయించడం జరిగింది. ముఖ్యమైన బందోబస్త్, దసరా మరియు భవానీ దీక్షా విరమణబందోబస్త్ లలో సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పర్యవేక్షిచడం జరిగింది. సి.సి. కెమెరాలను ఉపయోగించి 940 కీలక కేసులను ఛేధించడం జరిగింది. (మిస్సింగ్ పర్సన్స్–103 కేసులు, మిస్సింగ్ ఆర్టికల్–185 కేసులు, యాక్సిడెంట్ –168 కేసులు, దొంగాతనాలు–373 కేసులు, చైన్ స్నాచింగ్–48 కేసులు, భౌతిక దాడులు–14 కేసులు, ఇతర కేసులు –49 ఛేధించినారు.)

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటూ వివిధ సందర్భాలు మరియు కేసులకు సంబంధించి పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందిస్తూ, నిందితులపై తగు విధమైన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం అందించే దిశగా కృషి చేస్తున్న పోలీసు సిబ్బందికి, అధికారులకు అందుకు తోడ్పాటు ఇస్తున్న ప్రజలకు, వివిధ విభాగాల అధికారులకు, పత్రికా మిత్రులకు నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్.గారు కృతజ్ఞతలు తెలియజేసినారు. భవిష్యత్తులో కూడా అదే విధమైన తోడ్పాటును అందిస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు.

# కార్తీక వనసమారాధన కార్యక్రమం




కార్తీక మాసం చివరి ఆదివారం సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ పరిపాలన విభాగం సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని వికాస్ కళాశాల సమీపంలోని సామ్రాజ్య రిసార్ట్స్ నందు కార్తీక వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్.గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భరతనాట్యం మొదలైన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు మరియు పిల్లలకు మ్యూజికల్ చైర్స్ వంటి పలు ఆటల పోటీలను మరియు పాటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన వారికి నగర పోలీస్ కమీషనర్ గారి చేతులుమీదుగా బహుమతులను అందించడం జరిగింది.

# ఎస్.బి.ఏ.సి.పి. గా శ్రీ బి.పార్ధసారధి గారు మరియు ఏ.ఆర్.ఏ.సి.పి.గా శ్రీ డి.ప్రసాద రావు



సి.ఐ.డి. ఆర్.ఓ. తిరుపతి నందు ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ డి.ఎస్.పి.గా పదోన్నతి పొందిన శ్రీ బి.పార్ధసారధి గారు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనరేట్ ఎస్.బి. ఏ.సి.పి.గా మరియు ఏ.ఆర్.డి.ఎస్.పి.గా శ్రీకాకుళం నందు పనిచేస్తూ ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ ఏ.ఆర్.ఏ.సి.పి.గా బదిలీ అయిన ఈ నేపథ్యంలో శ్రీ బి.పార్ధసారధి గారు ఎన్టీఆర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి.గా మరియు శ్రీ డి. ప్రసాద రావు గారు ఏ.ఆర్.ఏ.సి.పి.గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసారు.



# ట్రాఫిక్ డి.సి.పి.గా బాధ్యతలు స్వీకరణ




రాష్ట్రంలో ఎస్.పి. (నాన్ క్యాడర్)ల సాధారణ బదిలీలలో భాగంగా తిరుపతి రెడ్ శాండిల్ యాంటి స్మగ్లింగ్ టాస్క్ ఫోర్సు ఎస్.పి. గా విధులు నిర్వహిస్తూన్న శ్రీ కె.చక్రవర్తి గారు ఎన్.టి.ఆర్ జిల్లా ట్రాఫిక్ డి.సి.పి.గా బదిలీ అయిన నేపథ్యంలో ట్రాఫిక్ డి.సి.పి. కార్యాలయం నందు శ్రీ కె.చక్రవర్తి గారు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్)గా బాధ్యతలను స్వీకరించి అనంతరం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్., గారిని మర్యాదపూర్వకంగా కలిసినారు.

# క్రైమ్ ఏ.సి.పి. గా శ్రీమతి కె.స్రవంతి రాయ్ గారు



తెనాలి సబ్ డివిజన్ డి.ఎస్.పి.గా పనిచేస్తున్న శ్రీమతి కె.స్రవంతి రాయ్ గారు బదిలీపై ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనరేట్ క్రైమ్ ఏ.సి.పి.గా బదిలీ అయిన, నేపథ్యంలో 29-05-2023వ తేదీన శ్రీమతి కె.స్రవంతి రాయ్ గారు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ క్రైమ్ ఏ.సి.పి.గా బాధ్యతలను స్వీకరించి, అనంతరం పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.ఎస్. గారిని మర్యాదపూర్వకంగా కలిసినారు.

# పోలీస్ వెల్ఫేర్ డే



గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. గారి ఉత్తర్వుల మేరకు పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ నెలలో ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని నిర్వహించి మొత్తం 31 ఫిర్యాదులు గురించి వారితో స్వయంగా పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు మాట్లాడి వాటిని సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# డయల్ యువర్ పోలీస్ కమీషనర్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా ఐ.పి.యస్. గారితో నేరుగా ప్రజలు మాట్లాడేందుకు ప్రతి శుక్రవారం "డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమం" ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 0866-2490613 నెంబర్‌కు ఫోన్ చేసి ప్రజలు తమ సమస్యలును నేరుగా పోలీస్ కమీషనర్ గారికి తెలియజేసుకోవచ్చును. మొత్తంగా డిసెంబర్ నెలలో 52 కాల్స్ స్వీకరించడం జరిగింది.

# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి



ది.15.12.2023వ తేదీన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 71వ వర్ధంతి సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీమతి అజిత వేజెండ్ల ఐ.పి.ఎస్. గారు మరియు పోలీసు అధికారులు నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.

# పోలీస్ కమీషనర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం



ప్రజా సమస్యల సత్వర పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు ఎన్.టి. ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు డి.సి.పి. శ్రీ విశాల్ గున్నీ, ఐ.పి.యస్., గారు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి డిసెంబర్ నెలలో మొత్తం 223 ఫిర్యాదులును స్వయంగా స్వీకరించడం జరిగినది.

# పోగొట్టుకున్న బ్యాగ్ అందజేయుట



ది 09-12-2023 తేదీన మధ్యాహ్నం 12 గంటల సమయంలో కామయ్య తోపు సెంటర్ వద్ద ఒక ప్రయాణికురాలు ఆటో ఎక్కి, విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద దిగి ఆటోలో బ్యాగ్ మర్చిపోయామని గమనించి విజయవాడ కమాండ్ కంట్రోల్ వద్దకు వచ్చి ఎస్.ఐ వాసిరెడ్డి శ్రీను గారిని కలిసి సదరు బ్యాగులో 20 వేల రూపాయలు డబ్బులు మరియు విలువైన వస్తువులు ఉన్నాయని తెలుపగా, ఎస్సై గారి ఉత్తర్వులు మేరకు సిబ్బంది సి.సి ఫుటేజ్ ద్వారా వెంటనే ఆటో నెంబర్ ని ట్రేస్ చేసి, ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును అందులో ఉన్న 20వేల రూపాయల డబ్బులను బాధితురాలకు అప్పగించడం జరిగింది.